

కొత్తాబాది గ్రామంలో సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



హాజీపూర్‌లో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# 'బాన్సువాడ' గులాబీమయం

- పోచారం గెలుపుపై నియోజకవర్గంలో మిన్నంటిన సంబురాలు
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంచిపెట్టిన బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్, డిసెంబర్ 3 : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోచారం శ్రీనివాసరెడ్డి పోటీ చేసి 23,464 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు, దేశాయిపేట్, కొత్తాబాది, హన్మాజీపేట్ తదతర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బైక్‌ర్యాలీలు నిర్వహించి, పటాకులు కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ సంబురాలు జరుపుకొన్నారు. పోచారం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. స్పీకర్ పని చేసి విజయం సాధించి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు పోచారం శ్రీనివాసరెడ్డి అని నాయకులు కొనియాడారు.



సోంపూర్‌లో మండలంలో స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



కోటగిరిలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



దేశాయిపేట్‌లో సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు

# అన్ని రౌండ్లలోనూ ఆధిపత్యం

- పోటీ ఇవ్వని కాంగ్రెస్, బీజేపీ
- 'స్పీకర్ ఓటమి' చరిత్రను గెలుపుతో తిరగరాసిన పోచారం

బాన్సువాడ, డిసెంబర్ 3 : రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు మొదటగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ కౌంటింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. 19 రౌండ్లల్లో ఓట్లు లెక్కించగా బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి 76 వేల 278 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డికి 52,814 ఓట్లు, బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణకు 23,685 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి నీరడి ఈశ్వర్‌కు 1,435 ఓట్లు, డీఎస్పీ అభ్యర్థికి 843 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 3,671 ఓట్లు వచ్చాయి, మరో స్వతంత్ర అభ్యర్థికి 341 రాగా.. నోటాకు 1012 ఓట్లు, 52 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి. మొత్తం లక్షా 60 వేల 131 ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భుజంగరావు తెలిపారు.

**258 పోలింగ్ బూత్‌లలో వివరాలు..**

మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,105 ఓట్లు, బీజేపీకి 1,376 ఓట్లు, బీఆర్ఎస్‌కు 3,344 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి 1,239 ఓట్ల ఆధిక్యం వచ్చింది. రెండో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3,311, బీజేపీకి 1,424, బీఆర్ఎస్‌కు 4,416 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 1,105 ఓట్ల ఆధిక్యం వచ్చింది. మూడో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,848, బీజేపీకి 1,645, బీఆర్ఎస్‌కు 3,764 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 916 ఓట్లతో ఆధిక్యం వచ్చింది. నాలుగో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3,070, బీజేపీకి 1,199, బీఆర్ఎస్‌కు 3,498 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 428 ఓట్ల ఆధిక్యం సాధించింది. ఐదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,909, బీజేపీకి 1,924, బీఆర్ఎస్‌కు 4,476 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ 1,567 ఓట్లతో ఆధిక్యంలో నిలిచింది. ఆరో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,226, బీజేపీకి 1,864, బీఆర్ఎస్‌కు 3,577 ఓట్లు రాగా.. 1,351 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించింది. ఏడో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 2,859, బీజేపీకి 2,079, బీఆర్ఎస్‌కు 3,527 ఓట్లు రాగా.. 668 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో నిలిచింది. ఎనిమిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3,567, బీజేపీకి 608, బీఆర్ఎస్‌కు 4,084 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో బీఆర్ఎస్ 517 ఓట్ల ఆధిక్యలో నిలిచింది. తొమ్మిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3,718, బీజేపీకి 689, బీఆర్ఎస్‌కు 3,897 ఓట్లు రాగా బీఆర్ఎస్ 179 ఓట్ల ఆధిక్యం సాధించింది. పదో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 3,127, బీజేపీకి 689, బీఆర్ఎస్‌కు 4,177 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ 1,050 ఓట్ల ఆధిక్యంలో నిలిచింది. 11వ రౌండ్‌లో కాంగ్రెస్ 3,897, బీజేపీకి 1,097, బీఆర్ఎస్‌కు 4,301 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ మాత్రం 404 ఓట్ల లీడ్‌లో నిలిచింది. 12వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,524, బీజేపీకి 1,304, బీఆర్ఎస్‌కు 4,340 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ 1816 ఓట్ల ఆధిక్యం సాధించింది. 13వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3,121, బీజేపీకి 666, బీఆర్ఎస్‌కు 3,281 ఓట్లు రాగా.. 160 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో నిలిచింది. 14వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,823, బీజేపీకి 773, బీఆర్ఎస్‌కు 4,227 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ 1404 ఓట్ల ఆధిక్యంలో నిలిచింది. 15వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1,475, బీజేపీకి 1,373, బీఆర్ఎస్‌కు 5,012 ఓట్లు రాగా.. 3,537 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో నిలిచింది. 16వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 3071, బీజేపీకి 983, బీఆర్ఎస్‌కు 4,500 ఓట్లు సాధించిగా.. 1,429 ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ ఆధిక్యంలో నిలిచింది. 17వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1,947, బీజేపీకి 2,278, బీఆర్ఎస్‌కు 4,555 ఓట్లు సాధించగా.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం 2,277 ఓట్ల ఆధిక్యంలో నిలిచింది. 18వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 2,277, బీజేపీకి 1,163, బీఆర్ఎస్ పార్టీ 4,684 ఓట్లు రాగా.. 2,407 ఓట్ల ఆధిక్యం బీఆర్ఎస్ పార్టీ నిలిచింది. 19వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1,291, బీజేపీకి 260, బీఆర్ఎస్‌కు 1,747 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ పార్టీ 456 ఓట్ల ఆధిక్యం సాధించింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాంగ్రెస్‌కు 437, బీజేపీకి 351, బీఆర్ఎస్ పార్టీకి 584 వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ పోస్టల్ బ్యాలెట్‌లో 147 ఓట్ల ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి 23,464 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

**ఆది నుంచే ఆధిక్యంలో పోచారం..**

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారంశ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహించిన బాన్సువాడ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆది నుంచి బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సాధించింది. నియోజకవర్గంలోని 258 పోలింగ్ బూత్‌లలో 19 రౌండ్లుగా ఓట్లు లెక్కించారు. ఏ ఒక్క రౌండ్‌లో కూడా బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ తగ్గలేదు.



పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కుటుంబ సభ్యులు



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాసరెడ్డి



పోచారం శ్రీనివాసరెడ్డికి హారతి ఇస్తున్న భార్య పుష్పమ్మ